# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 13 | 16.09.2025 | మంగళవారం | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయలగ వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# తండాకు బస్సు వచ్చింది..!

- రవాణా సౌకర్యంతో నెరవేరిన తాండ వాసుల కల
- సూర్య, ఎక్యా తండాలకు బస్సు సౌకర్యం
- బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి వాణి, రాయపర్తి :** ఎన్నో దశాబ్దాలుగా రవాణా సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని సూర్య తండా, ఎక్యా తండా గ్రామ ప్రజల కళ ఎట్టకేలకు నెరవేరింది. గ్రామీణ ప్రాంతాల



అభివృద్ధిలో భాగంగా, వరంగల్ - సూర్య తండా,ఎక్యా తండా, అన్నారం గ్రామాల మీదుగా నడిచే నూతన బస్సు సర్వీస్‌ను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న రవాణా సౌకర్యం ఏర్పాటు చేయడం పట్ల ఆనందంగా ఉందని చెప్పారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, గృహిణులు ఇలా ప్రతి ఒక్కరికీ ఈ కొత్త బస్సు సర్వీస్ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. తండా గ్రామాల అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తానని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల అభ్యర్థనలే నాకు ప్రాధాన్యం. మీ అవసరాలను తీర్చడం నా ధ్యేయం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి

# డీలర్ల సమస్యలు

- డీలర్లకు గౌరవ వేతనంపైసానుకూల స్పందన..
- సీఎంను కలిసిన రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ బ్యూరో :** రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని, రేషన్ డీలర్లకు గౌరవేతనం అందించాలని తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి డీలర్ల ప్రధాన సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. సీఎం సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే డీలర్ల ప్రధాన సమస్యలను నెరవేస్తానని హామీ ఇచ్చారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేశ్ బాబు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలసి డీలర్ల ప్రధాన సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేశ్ బాబు, ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల హన్మాండ్లు హైదరాబాద్‌లోని సీఎం నివాసానికి వెళ్లి హాజరయ్యారు. తొలుత సీఎం ను శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సంర్భంగా సీఎం మాట్లాడుతూ.. 'మీ గురించి రాజేందర్ అన్న చాలా సార్లు చెప్పారు. మీ నాయకత్వం గురించి నాకు చాలా రోజుల నుండే తెలుసు' అని అభినందించారు. దానికి ప్రతిగా రమేశ్ బాబు మాట్లాడుతూ.. మా 17,000 మంది డీలర్లు మీ మీదే ఆశలు పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే మా సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మి ఎల్లప్పుడూ మద్దతు ఇచ్చాం. గౌరవ వేతనం కోసం అందరం ఎదురుచూస్తున్నాం" అన్నారు. సీఎం మాట్లాడుతూ సరదాగా "మరి కమిషన్ పెంపు వద్దా?" అని ప్రశ్నించగా, రమేశ్ బాబు "అదీ పెంచాలని కోరుతున్నాం" అని అభ్యర్థించారు. అందుకు స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి పేదలకు సన్నబియ్యం అందిస్తున్నాక, డీలర్ల పట్ల గౌరవం మరింత పెరిగింది. మీ ఆశలు వమ్ము కావు. డీలర్లకు తప్పకుండా గౌరవ వేతనం ఇస్తాం. కొద్దిరోజులు ఓపిక పట్టండి. త్వరలోనే రాజేందర్ అన్న ద్వారా మిమ్మల్ని మళ్లీ ఆహ్వానించి, మీ కోరికలను నెరవేర్చుతాను" అని హామీ ఇచ్చారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో

# 10,321 కేసులు పరిష్కారం

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, 10321 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 83 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ అయిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ తో ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన

# ఎమ్మెల్యే నాయిని

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సోమవారం హైదరాబాదులో కలిశారు. అక్టోబర్ 16, 17, 18 తేదీలలో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 5 వ ఓపెన్ అండర్ 23 అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరారు. అథ్లెటిక్స్ కాంపిటీషన్ పోస్టర్ ను సీఎం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, రాష్ట్ర అథ్లెటిక్ చైర్మన్ ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా క్రీడా శాఖ అధికారి అశోక్ , జాయింట్ సెక్రటరీ సారంగం ఉన్నారు.








# కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**పాలకుర్తి వాణి, తొర్రూర్ :** పేద కుటుంబాల పెళ్లిళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాల ప్రయోజనం చేరేలా కృషి జరుగుతోందని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు మండలం లోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం 78 మంది లబ్ధిదారులకు 78,09,048 రూపాయల విలువైన కళ్యాణలక్ష్మి -షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పెళ్లిళ్లు గౌరవప్రదంగా జరిగేందుకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ను అమలు చేస్తోందని తెలిపారు.

**రాయపర్తిలో...**

రాయపర్తి : కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్తో పాటు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాయపర్తి లో లబ్ధిదారులకు అందజేశారు. 72 మంది లబ్ధిదారులకు 72,08,352/ లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. 34 మంది అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారులకు 14,03,500/ లక్షల సీఎం సహాయనిధి చెక్కులను కూడా అందజేశారు.

# ఉపాధ్యాయులకు సన్మానం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** గూడూరు పాఠశాలలో ఉపాధ్యాయులందరిని గ్రామ మాజీ సర్పంచ్, చుక్కా రామయ్య ట్రస్ట్ చైర్మన్ శ్రీ మాచర్ల పుల్లయ్య సోమవారం ఉపాధ్యాయులను సన్మానించారు. పుల్లయ్య మాట్లాడుతూ.. గత సంవత్సరం పదవ తరగతిలో మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 5000, 3 వేల రూపాయలను అందజేస్తామన్నారు. ఈసారి పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలు శైలజ గారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం వల్ల విద్యార్థులలో పోటీతత్వం పెరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టినందుకు చుక్కా రామయ్య ట్రస్ట్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిర్మల, చంద్రమోహన్, రమేష్ బాబు, దయాకర్ రెడ్డి, మధుకర్, నవీన్, నజీమా, చిట్యాల యాదగిరి, సులోచన పాల్గొన్నారు.






# సీఎం సహాయ నిధి పేదలకు వరం

- **పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**
- **36 మంది లబ్ధిదారులకు రూ.11.93 లక్షల సాయం**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రజల ఆరోగ్యం కాపాడటం, పేదలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 36 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.11,93,000 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం సహాయనిధి ఒక వరప్రసాదం అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కారు పోతుల శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పి కో ఆప్షన్, ఎండి.మదర్ , కాంగ్రెస్ నాయకులు రవి నాయక్ పాల్గొన్నారు.

# కార్యకర్తలకు కాంగ్రెస్ అండ

- **టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కార్యకర్తలకు కాంగ్రెస్ అండగా నిలుస్తుందని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. పాలకుర్తిలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఝాన్సీరెడ్డి సమీక్ష నిర్వహించారు. గ్రామాల వారీగా పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యలు, సభ్యత్వ నమోదు, రాబోయే ఎన్నికల వ్యూహరచనపై వారు విశ్లేషణ చేశారు. ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం అందరి బాధ్యతని, ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు చురుకుగా పనిచేయాలన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ తార, మండల మహిళా అధ్యక్షురాలు భోగాల మాలతీ రెడ్డి పాల్గొన్నారు.





# నేల ఓరిగిపోయిన శివాలమర్రి

**పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు**

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** ఐనవోలు మల్లిఖార్జున స్వామి దేవాలయ సమీపంలోని దాదాపు 100 ఏండ్ల చరిత్ర కలిగిన శివాలమర్రి చెట్టు నేలకొరిగింది. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా నేల ఓరిగిపోవడంతో చెట్టు వేర్లు బయటపడ్డాయి. ఈ పరిణామాన్ని గమనించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు అధికారులతో కలిసి పరిశీలించారు. పునర్నిర్మాణ చర్యలకు అవకాశం ఉంటే ఓసారి పరిశీలించాలని ఎమ్మెల్యే సూచించారు. చారిత్రక చెట్టు నేలకొరగడం బాధగా ఉందని నాయకులు వాపోయారు.




# బడికి ఫ్యాన్లు అందజేత

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** ఆలేటి సిద్ధిరాములు (అడ్వకేట్) జనగామ జిల్లా వాస్తవ్యులు మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ పాలకుర్తి ప్రాథమిక పాఠశాలకు చేయూతనందించారు. బడి అభివృద్ధిని గమనించి, విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచినందుకు గాను, విద్యార్థుల అవసరార్థం లైబ్రరీ గదికి 6000 రూపాయల విలువ గల 3 ఫ్యాన్లు బహుకరించారు. ఇక ముందు కూడా పాఠశాల విద్యార్థులకు అవసరమయ్యేటువంటి వసతులను ఏర్పాటు చేస్తామని ఆయన సందేశంలో తెలియజేశారు. బహూకరించిన ఫ్యాన్లను పాలకుర్తి మండల ఎంఈఓ పోతుగంటి నర్సయ్య చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కు వినతిపత్రం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి విహెచ్ఎస్ వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు. ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం ప్రయత్నించారు. పింఛన్లను సకాలంలో పెంచి అందజేయాలని నినాదాలు చేశారు. తహసిల్దార్ నాగేశ్వరచారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకుడు చెరుపల్లి యాదగిరి స్వామి, విహెచ్పిఎస్ జిల్లా నాయకులు బొంకూరు ఉప్పలయ్య, దిండిగాల వెంకన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దండు రామచంద్రు , మండల నాయకులు జంగం నరేష్, శివరాత్రి వెంకటేష్, ఎం నరసయ్య, బి సత్తయ్య, జి కుమార్, పి సోమన్న, బి ఉప్పలయ్య, ఏ శివ, డి సురేష్, వినోద, ఐలమ్మ, కోరమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341